# వంటింటి కుందేలు



**వానిగాడు**, బాబిగాడు నిద్రపోయారు. వాళ్ళను పక్క పడుకోబెట్టి దుప్పట్లు కప్పింది. కృష్ణమూర్తి హాల్లో కూర్చుని పేపరు చూస్తున్నాడు. హాల్లోకివచ్చి అతనికి ఎదటి కుర్చీలో కూర్చుంది పార్వతి. కాస్సేపు ఇటూ అటూ చూసింది. కృష్ణమూర్తి పేపరులోనుంచి తల పైకెత్తలేదు. నిశ్శబ్దంగా లేచి పిల్లల గదిలోకి వెళ్ళిపోయింది. చిన్న వెధవలు! అప్పుడే అటూ ఇటూ పొర్లి దుప్పట్లు తొలగించేసుకున్నారు. మళ్ళీ సర్ది దుప్పట్లు కప్పింది. కొత్తగా కొన్న ఆ పువ్వుల దుప్పట్లకేసి ఓ క్షణంపాటు తృప్తిగా చూసుకుంది. పడకగదిలోకి నడిచింది పార్వతి. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. కాని పార్వతి చెవుల్లో అర్థంకాని హోరు బయలుదేరింది. 'ఎవరు అర్థం చేసుకుంటారు నన్ను? నా ఊహలను, ఉద్వేగాలను ఎవరితో చెప్పి చర్చించను?' అని తనలో తను తర్కించుకుంటూ మంచం అంచు మీద కూర్చుంది. 'అసలు ఎందు కిలాంటి ఆయోమయంలో పడ్డాను? అనూరాధ మాటలు నాలో ఇలాంటి పిచ్చి ఆలోచన ఎందుకు లేవనెత్తాలి?' అని విసుక్కుంది.


'నా జీవితంలోకల్లా మధురమైన ఆ రోజు నేను ఎలా మరిచిపోయాను?'


...ఏడు సంవత్సరాలకిందట వానిగాడు ఇంకో రెండు నెలలు పుడతాడనగా ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి, 'అమ్మయ్య! ఇన్నాళ్ళకి ఇల్లుదాటి బయటికి వెళ్ళక్కర లేదు! బహుకాల ప్రయాణం తరవాత ఇల్లు చేరి నట్టుంది' అని తృప్తిగా నిట్టూర్చింది పార్వతి...

"పురుడు పోసుకున్నాక తిరిగి చేరవచ్చుగా" అన్న స్నేహితులను, చుట్టుపక్కలవారిని ఇన్నాళ్ళు ఆకట్టుకు వచ్చింది, అప్పుడు చూద్దాంలే అని. 'అందరికంటే నీ అనూరాధ! హుఁ' అనుకుంది. తలనొప్పై తల అన్ని కళ్ళు మూసినా మనస్సు ఆలోచించడం మానడం లేదు.

అనూరాధను గురించి ఆలోచిస్తూ పడుకుంది. బాబిగాడు కూడా మాటలను నేర్వడం ప్రారంభించాడు.


ఇప్పుడే వెలువడింది! ఇప్పుడే కొనండి! ఇవాళే వ్రాయండి!
రాయల పెద్దబాలశిక్ష
అర్. అర్. ఏజన్సీస్, 9, మద్రాసు-1.

నేషనల్ ట్రాన్సిస్టర్
రు. 68/- లకు మాత్రమే

సంగీతం వినటానికి ...
గ్యారంటీ. రెండు టార్చి సెల్సులో ...
వి.పి.పి. ఖర్చులు రు. 4/—లు అదనం. ...
VERMA CO., (TWAP) POST BOX NO 1222, DLLHI-6.

ఇప్పుడు వంట క్షేమంగా సులభంగా చేసికొనండి!

కుంకుం బ్లూఫ్లేమ్ సేఫ్టీ స్టవ్
Kum Kum
TRADE MARK
వంపులేదు, పొగలేదు, ...
... గ్యారంటీ ఇవ్వబడింది.
తయారుచేయువారు: సుధా ఇండస్ట్రీస్, కలకత్తా—34.
ఏకైక పంపిణీదారులు: సెరమిక్ ఏజన్సీస్, 20, పోలక్‌వీధి, కలకత్తా-1.
Progressive/KAJ

# వంటింటి కుందేలు!

ఆ రోజు ప్రారంభం అయింది అసలు గొడవ! వాణ్ణి స్కూలుకు పంపించాక ఇల్లంతా చిన్నబోయింది. ఏం తోచక ఇంట్లో అవీ ఇవీ సర్దుతూంది పార్వతి. అప్పుడు—అప్పుడే అనూరాధ పరిగెత్తుకువచ్చింది అర్జెంటు పని ఉన్నట్టు.

"ఏమే, పార్వతీ, బాబ్జీ కూడా స్కూలుకి వెళ్ళిపోయాడు కదా? ఇంకిప్పుడేం చేస్తావు?" అంది ఆత్రతతో, అక్కడి కదేదో విషమ సమస్య అయినట్టు! పార్వతి సమాధానం చెప్పకపోయేసరికి పక్కనున్న కుర్చీ చేతిమీద కూర్చుంటూ—

"మళ్ళీ ఏదైనా జాబ్‌లో చేరవచ్చు హాయిగా" అంది అనూరాధ.

"నా కలాంటి ఉద్దేశ్యం లేదు. రాధా, ఇప్పటికీ, నా దృష్టి అంతా వంటింటిమీద ఉంది, ఎన్నాళ్ళనుంచో నన్నాలని. ఇప్పటికి తీరిక చిక్కింది. ఇవాళే ప్రారంభిస్తాను" అంటూ పిల్లల పడక గదిలోకి నడిచింది పార్వతి.

"అదేమిటి? ఈ పని ఎంతకాలం పడుతుందేం! తరవాతైనా బోర్ కొట్టదా?" పార్వతి వెనకే నడుస్తూ ఆశ్చర్యం ప్రకటించింది అనూరాధ.

"ఈ దుప్పట్లు చూశావా? కొత్తగా తెచ్చాను. పువ్వులు బాగుంది కదూ!" మడుస్తున్న దుప్పటి చూపెట్టింది పార్వతి.

"అదేమిటి, పార్వతీ? పెళ్ళికి పూర్వం ఎంత చలాకీగా ఉండేదానివి! ఇప్పుడిలా ఇరవై నాలుగు గంటలూ ఇంటిపట్టున ఉండవలసిన అవసరం తీరిందిగా? నిజంగానే అంటున్నావా? లేక ఏదైనా ప్లాను వేశావా?" కుతూహలం అణచుకోలేక అడిగింది అనూరాధ.

"నేనేం అనుకోడం లేదోయ్. ఆ ఉద్యోగాలూ, సరదాలూ అన్నీ అయాక ఈ ఇల్లూ పాపలూ చాలనిపించింది నాకు" అంది తృప్తిగా పార్వతి.

"నీకున్న అనుభవం ఏమిటి? ఇప్పుడీ సంఘంలో ఆడవాళ్ళకున్న అవకాశాలతో మళ్ళీలా మాట్లాడ్డం ఏమీ బాగులేదు, పార్వతీ. టాలెంట్ వంటింట్లో పూడ్చిపెట్టడం ఏమిటి? నాన్సెన్స్" అంది అసంతృప్తిగా అనూరాధ.

పార్వతి తిన్నగా వంటింట్లోకి దారితీసింది. కాస్సేపు ఈ కబురూ ఆ కబురూ చెప్పాలని చూసింది అనూరాధ కాని చివరికి పార్వతి ధోరణి అర్థం చేసుకోలేక వెళ్ళిపోయింది.

ఇది జరిగి రెండు నెలలయింది.

ఆనాటినుంచీ కూడా వాతావరణంలో చిన్నచిన్న మార్పు తెలియకుండానే ప్రవేశించింది. టిఫిన్ తింటూ, భోజనాలు చేస్తూ వంటలు, రుచులు చర్చించడం మానేసింది పార్వతి. ఆత్మాభిమానం మీదా, వ్యక్తిత్వ వికాసంమీదా కబుర్లు దొర్లడం ప్రారంభించాయి. ఆడదైతేనేంటుకు? తల్లి అయితేనేంటుకు? సంపాదించిన అనుభవాన్ని, నేర్చిన నేర్పును వృథా ఎందుకు

**స్త్రీలు ఉద్యోగాలు చెయ్యాలా? అన్నది ఈనాడు అర్థం లేని ప్రశ్నగా తయారైంది. సమాధానం అన్వేషించ ప్రయత్నించడమూ అంతే. అంతమాత్రంచేత ఉద్యోగాలు చెయ్యాలని కాదు. చెయ్యకూడదని అంతకన్నా కాదు. అంతకన్న స్త్రీ ఎందుకు జీవించాలి? అని ప్రశ్నించుకొంటే సబబుగా ఉంటుందేమో!**

చేసుకోవాలి? అంటూ చర్చలు ప్రారంభం కావడం, విశ్రాంతిలో మునిగిపోవడం అలవాటు అయింది.

వంట ఇంట్లో సరదాకి ఏ అప్పడాలో, వడియాలో వేయించడానికి నూనె వేడిచేసినా—ఆ నూనెలో కూడా మహిళోద్యమ కర్తలు, సంఘ సేవికలు, హక్కులకోసం గొంతు చించుకుని ఉపన్యాసాలిచ్చేవాళ్ళు కిలకిలా కని పించడం ప్రారంభించారు పార్వతికి!

చుట్టుపక్కలవాళ్ళలో చాలామంది పెళ్ళి అయాక ఉద్యోగాలు మానలేదు. పురుళ్ళకో పుణ్యాలకో మానినా కొంతకాలం తిరిగి ఉద్యోగాలలో తల దూర్చేశారు. అంత దాకా ఎందుకు? కృష్ణమూర్తి ఆఫీసులోనే ఉంది ఉష. పిల్లా పాప తరవాత హాయిగా ఉద్యోగం చేస్తోంది. "అందరికీ తలలో నాలుక. ఉష లేకుంటే మొత్తం ఆఫీసుకి పక్షవాతం వస్తుంది!" అంటాడు కృష్ణమూర్తే!

చుట్టూ ప్రపంచం కదులుతూ, ఏదో ముందుకు పోతోంది. తనుమాత్రం వెనకబడిపోతున్నాను అన్న బెంగ, చేతకానితనమేమో అన్న దిగులుపట్టి బాధించ సాగాయి పార్వతిని. నేనెవరు? అంటూ పదే పదే ప్రశ్నించుకుంటే, "నే నెంత అందంగా ఇల్లు పెట్టినా అది ప్రపంచానికి కక్కర్లేదు! నేనెంత బాగా వండితే మటుకు అది సంఘానికెందుకు? అన్ని పనులు తెలిసీ ఏం ప్రయోజనం? ఈ నాలుగు గోడలమధ్యనేగా!" అన్న నిస్పృహ ఆవరించింది పార్వతిని.

వంట చేసుకుంటూ, బట్టలు కుడుతూ కూని రాగాలు కూడా తీయడం మానేసింది పార్వతి. ఆమె మనస్సంతా అర్థంలేని వ్యాకులతతో నిండింది.

ఆ రోజు ఏమయింది?

స్కూల్లో నానిగాడు ఎవరో కుర్రాడితో ముష్టి యుద్ధం చేశాడు. కన్ను వాచి మూసుకుపోయింది. భయపడి డాక్టరు రావుగారి క్లినిక్కు తీసుకువెళ్ళింది. ఎప్పుడూ సరదాగా పలకరించే సరస్వతి ముందు గదిలో లేదు. పేషంట్లు రొదగా మాట్లాడుకుంటు న్నారు. తనకు అవకాశం వచ్చేసరికే ఓ గంట పట్టింది!

"సారీ, మిసెస్ కృష్ణమూర్తి, మా సరస్వతి వెళ్ళి పోయింది. పెళ్ళి నిశ్చయం అయిందట. పెళ్ళికాని పిల్లలను ఉద్యోగంలో పెట్టుకుంటే ఇలాంటి చిక్కులు తప్పవు" అని కబుర్లు చెబుతూ కుర్రవాడి కన్ను పరీక్ష చేస్తున్నారు డాక్టరుగారు.

"మిసెస్ కృష్ణమూర్తి, మీకు తెలిసినవాళ్ళు ఎవ రైనా ఉంటే చూడు. అసిస్టెంట్ లేకుండా ఓ క్షణం సాగదీ క్లినిక్‌లో." కుర్రవాడి కంట్లో (డ్రాప్స్) వేశారు డాక్టరుగారు. అప్పుడే పార్వతికేసి తీక్ష్ణంగా చూశారు!

"అరె, మరిచేపోయాను. మీ చిన్నవాడు కూడా స్కూలుకి వెళ్ళిపోతున్నాడుగా? మీరే ఎందుకు రాకూ డదు? కొంచెం మార్పు సరదాగా ఉంటుంది గదా!" అన్నారు డాక్టరుగారు. ఆయన తను ఓ వ్యక్తి అని గుర్తించారని ఆశ్చర్యపడింది పార్వతి. 'తను ఓ పని చెయ్యగలనని ఆయనకు నమ్మకం ఉంది' అనుకుంది.

"మీరే వస్తే నా కెంతో సంతోషం. అయినా నెమ్మదిగా ఆలోచించి ఫోన్ చేస్తారుగా?" అంటూ తరవాత పేషంటును లోపలికి పిలిచారు డాక్టరుగారు.

హఠాత్తుగా జరిగిన ఈ పరిణామానికి ఉబ్బి తబ్బిబ్బయిపోయింది పార్వతి. ఏదో నిద్రలో నడిచే దానిలా క్లినిక్‌లోంచి ఇవతలకి వచ్చింది. రంగు రంగుల మేఘాలు దూది పింజెల్లా ఆకాశంలో ఎగురుతున్నాయి!

రాత్రి భోజనాల దగ్గర కృష్ణమూర్తికి చెప్పా లనుకొంది. కాని ఎలా ప్రారంభించడమో తెలియలేదు.

"అలా నోట్లో అన్నం పెట్టుకుని మాట్లాడవద్దని ఎన్నిసార్లు చెప్పాలి?"

"తిన్నగా కూర్చో. ఆ గునేమిటి?—ఇంతకుమించి మాటలు రావేం? ఆడవాళ్ళ మెదడు ఇలాగే మొద్దు బారిపోతుందా! ఇల్లే స్వర్గం అని మురిసిపోయినదాని ఫలితమా ఇది!" కొంచెం పౌరుషం తెచ్చుకుంది పార్వతి. ఆ వేడిలోనే డాక్టరుగారు అన్న సంగతి కృష్ణమూర్తికి చెప్పింది.

మాట విన్న క్షణంలో బిత్తరపోయినా, మరు క్షణంలో తేరుకున్నాడు కృష్ణమూర్తి. ఓ క్షణం అట మటాయించి, పార్వతికేసి ఓ చిరునవ్వు పారేశాడు!

"ఇలాంటివి ఓ సారి ప్రయత్నించడంలో తప్పేం లేదు, పార్వతీ. తప్పకుండా ఒప్పుకో" అన్నాడు.

"మరి పిల్లలు?" అంది దిగులుగా పార్వతి.

"వాళ్ళేం అయిపోతారు? అయినా నాలుగున్నర దాటాక కాని రారుగా" అన్నాడు కృష్ణమూర్తి. తన విశాల హృదయానికి, దృక్పథానికి తనను తానే అభినం దించుకున్నాడు మనస్సులో!

సరే, ఏమైనాగానీ అని డాక్టరుగారికి ఫోనుచేసి సోమ వారంనుంచి తను వస్తానని చెప్పేసింది. అప్పటినుంచే దిగులు పట్టుకుంది పార్వతికి.

సోమవారం రానే వచ్చింది.

ఏడు సంవత్సరాల క్రిందట, ఏడు సంవత్సరాల కుటుంబ యాత్ర తరవాత తను ఒక వ్యక్తిగా తిరిగి సంఘంలో అడుగు పెడుతున్నానని గర్వపడింది పార్వతి. ఉదయం పిల్లలను స్కూలుకు, కృష్ణమూర్తిని ఆఫీ సుకు పంపించేసింది., మంచి చీరతీసి కట్టుకుంది. ఇల్లు తాళంవేస్తూ, బాత్‌రూమ్ తలుపు సరిగ్గా వేశానో లేదో అని మళ్ళీ లోపలికి వెళ్ళింది. తలుపులన్నీ ఓ సారి చూసి, తాళం వేసుకుని ఉద్యోగానికి బయలుదేరింది పార్వతి....

సాయంత్రం కృష్ణమూర్తికి విశేషాలన్నీ చెప్పాలని



సింహాచలంలో సింహం

చిత్రం—బి. ఆర్. (చేకెట్టిపాలెం)

చూసింది. ముప్ఫయిఆరు ఉత్తరాలు పంపానంది. పేషంట్స్ తనను ఇట్టే గుర్తు పట్టారంది. రంగనాథ రావు డాక్టరుగారికి ఆరువందల చిల్లర బాకీ పడ్డారంది. అన్నింటికీ 'ఊ' తోనో, 'ఊహుఁ' తోనో సమాధానం చెప్పాడు కృష్ణమూర్తి. బాబిగాడుమటుకు, "మరింక నాకు కుక్కపిల్ల నెందుకు కొంటావూ? నేను స్కూలుకి వెడితే దాన్నెవరు చూసుకుంటారు?" అన్నాడు.

"అమ్మా, నా కేదైనా వస్తే?" అడిగాడు నానిగాడు.

"సెలవు పెడతాలేరా. పోయి పడుకోండి" అంది విసుగ్గా పార్వతి. తల్లిలో ఏదో తమ కర్థంగాని గాంభీర్యం వచ్చిందని గ్రహించారు పిల్లలు.

రోజులు గడుస్తున్నాయి. పార్వతి కష్టపడి ఒక పద్ధతిలో ఇంటి పని, వంటపని ముగించుకోవాలని తాపత్రయ పడుతూంది. రోజూ కూడా, తను వెడుతూ ఇంటికి తాళం వేస్తున్నప్పుడు 'నేను నా పేధకి

కె. రాములమ్మ

**ఉచితం**

45 చిత్రాలతో 232 పుటలతో ఉన్నసి బైండులో—పోస్టేజి ఉచితం.

**'వనసీమలలో'** ఆంధ్రప్రభ వారపత్రికలో వరుసగా ప్రకటింపబడి వేలాది పాఠకుల్ని ఆకట్టుకొనిన 'వేంబి అసాధారణ జీవితం.

**'వనసీమలలో'** లవప్పం మధ్య నోరులేని జీవాల ప్రేమానుబంధాలను చిత్రిస్తూ, తియనిశైలిలో పడిపిన మహీధర నళినీ మోహనరావు రచన.

సావ్రపలిరు.3-7ంలు, వెల ప్రతి రు. 5—

నేడే M.O. చేయండి. వి. పి. లు లేవు.

**అవంతీ ప్రచురణలు,**

ప్రజాశక్తినగరం, విజయవాడ—2.


# వంటింటి కుందేలు

మసు మెదుతున్నాను. వ్యక్తిత్వాన్ని వికసింపచేసు కుంటున్నాను' అని తనకు తనే సమాధానం చెప్పుకుని పనిలోకి వెళుతూంది. కాని పక్కింటి అనూరాధకు మటుకు పార్వతికి లభించిన స్వేచ్ఛకు కొంచెం కన్నె ర్రగా ఉన్నట్టుంది.

"ఏం, పార్వతీ, ఈ రోజు చాలా లేటుగా వచ్చినట్టు న్నావే? నానిగాడు మెట్లెక్కుతూ బోర్లా పడ్డాడు, పాపం!" అనో, "ఈ లో జేమిటోయ్ అలా మాసిన గుడ్డ వేసుకుపోతున్నాడు బాబీ" అనో వ్యాఖ్యానం చేస్తూనే ఉంది.

"ఏం చెయ్యను, రాధా! ఓ క్షణం తీరిక ఉండడం లేదు. సాయంత్రం వచ్చేసరికి 'నాకు కుక్కపిల్లని తెచ్చిపెట్టరు' అంటూ బాబిగాడి గోల. ఒకటే కాకి గోల అనుకో" అంది పార్వతి.

"పోనీలే, పార్వతీ! ధైర్యం చేశావు కనక, సరి పోయింది. లేకుంటే ఆ గోలే ఇరవైనాలుగు గంటలూ ఉండేది!" అంది ఓదార్పుగా.

కృష్ణమూర్తి మటుకు చిదానందమూర్తిలా కాలం గడుపుతున్నాడు. పార్వతి అభీష్టానికి ఎదురు చెప్పడం ఇష్టంలేదతనికి. ఇంట్లో చిన్న చిన్న ఇబ్బందులు వచ్చినా, హోటలు టిఫిన్ పడకపోయినా, ఇంట్లో సదు పాయాలు తగ్గినా అంతగా పట్టించుకోడంలేదు. సరి కదా సాయంత్రం ఇంట్లోనే ఉంటూ పిల్లలతో కాల క్షేపం చేస్తున్నాడు!

• • •

"మిసెస్ కృష్ణమూర్తీ, నా కెందుకు తోచలేదు ముందు. మీలాగా కుటుంబ స్త్రీ అయితే నిశ్చింతగా పని చేస్తారు. అదే పెళ్ళిగాని పిల్ల అయితేనా కళ్యాణ ఘడియకోసం ఎదురుచూస్తూ ఉంటారు" అన్నారు డాక్టరుగారు.

"నాకలా అనిపించదు, డాక్టరుగారూ. అవసరం కొద్దీ గాని ఏ ఆడపిల్లా ఉద్యోగమే ధ్యేయం అని చెయ్యదు. గట్టిగా వాదించినా వాళ్ళు తమకు తామే సమాధానం చెప్పుకుంటున్నా రనుకోవాలేగాని అదే నిజం అనుకోకూడదు మీరు" అంది పార్వతి.

డాక్టరుగారికి ఆశ్చర్యం వేసింది. "అయితే మీ మాటేమిటి? మీకేం అవసరం ఉందనీ ఈ పనికి ఒప్పుకున్నారు? కాలక్షేపానికేగా?' అని అడిగారు.

"ఏమో? దీల్లో ఎలా వచ్చి చిక్కుకున్నానో అనిపిస్తూంది! గంటలతరబడి ఏ పనీ లేకుండా ఉంటే, నా అంతరాత్మ ఘోష పెట్టినట్టుంది! ఇదే మా అమ్మ ఇంట్లో ఇరవైనాలుగు గంటలు కాదు శాశ్వతంగా పడిఉన్నా ఎవరూ ఏమీ పట్టించుకున్నట్టు లేదు. సంఘా నికీ, దేశానికీ ఏదో లోటు జరిగిపోతూందనీ అను కున్నట్టు తోచదు. కాని రోజులు మారాయి, డాక్టరు గారూ. ఇంట్లో కూర్చుని ఏం చేస్తావు? అనే ప్రశ్న లకు సమాధానం చెప్పలేక ఇదిగో ఇక్కడున్నాను నేను" అంది పార్వతి. దీర్ఘంగా నిట్టూర్చింది.

"తోచకపోతే సాయంత్రంపూట ఏదైనా డిన్నమోకి చదవచ్చుగా?" అన్నారు డాక్టరుగారు.

"అబ్బే అది కుదరదు. పిల్లలేమైపోతారు? కుటుంబం ఎలా సాగుతుంది? ఇప్పటికే పెద్ద ఇబ్బం దిగా ఉంది" అంది నిస్పృహగా పార్వతి.

సాయంత్రం ఇంటికి వెళ్ళేసరికి ఇన్ని పోటు లని బాబిగాడు ఏడుస్తూ మెట్లమీద కూర్చుని ఉన్నాడు. రాత్రికి ఎవరినో స్నేహితులను భోజనానికి పిలిచారు కృష్ణమూర్తి. బాబిగాణ్ణి డాక్టరుకు చూపెట్టాలి. ఇల్లు సర్దాలి. అదో చిన్నసైజు గాలివానగా తయారయింది! గుండె జారింది పార్వతికి.

బాబిగాణ్ణి డాక్టరు దగ్గిరికి తీసుకువెళ్ళి వచ్చి వంట ప్రారంభించింది. సమయం దాటుతూంది. ఇంక ఇల్లు సర్దెయ్యడం ఎప్పుడు? కళ్ళు నీళ్ళ పర్యంతం అయింది పార్వతికి.

ముందు హాల్లో నిలబడి మధ్యగా నిలబడింది. 'అబ్బబ్బ! ఆ కుర్చీలు చూడు. ఆ కిటికీలో పుస్తకాలు పత్రికలు దొంతరలు చూడు! గోడమీది బొమ్మలు, వాటిమీద అరంగుళం మందాన్ని దుమ్ము! ఛ ఛ. ఇంత ఊరు కుని లాభంలేదు. ఎవరూ చదవని ఈ పేపర్లు కొనడం దేనికి? ఇల్లంతా ఇలా నింపెయ్యడం ఎందుకు? దీనికంతకీ ఒకటే పద్ధతి. అన్నీ తీసిపారేస్తాను! సింపుల్‌గా ఉంచుతాను ఇల్లు' అని స్వగతం పలుక్కుంది పార్వతి. అంతే. గూళ్ళలో పుస్తకాలు, పత్రికలు, గోడల మీది బొమ్మలు, కుర్రవాళ్ళ చెత్త—అంతా తీసి స్టోర్ రూములోకి దారితీసింది. కోపంతో మండిపడిపోతూ, సామానుల గదికి హాలుకీమధ్య ట్రిప్పులు వేస్తూంటే, వాళ్ళ ఆస్తి ఏదో నాశనం అయిపోతున్నట్టు తర్కించటు త్వరగా నడుస్తూ తమ తమ వస్తువులు దాచుకుంటు న్నారు కుర్రాళ్ళు! వెధవలు. అసలే కోపంతో విసు గులో పని త్వరగా జరగని సమయంలో పార్వతి ఏం చేస్తూందో చూద్దామని వచ్చింది పక్కింటి అనూరాధ.

వచ్చింది ఊరుకోక, "పార్వతీ, బాబిగాడు ఓ ఊర కుక్కపిల్లని తెచ్చాడు స్కూలునుంచి. చూడలేదూ?" అంది.

అంతటితో ఊరుకుంటుందేమో అని చూసింది. పార్వతి. కాని అనూరాధకు తన హద్దు తెలియదు. "అది మధ్యాహ్నం అంతా ఒకటే గోల అనుకో! నా పూలమొక్క తొక్కి తగలెట్టింది!" అంది అనూరాధ.

వడవబోతున్నదల్లా ఆగి నడుంమీద చేతులాన్చి నిలబడింది పార్వతి. అనూరాధకేసి నిప్పులాగ చూసింది.

"అలాగా! పోనీలే దడి ఎత్తు చేయిస్తాను! నేను దూరంగా ఉన్నప్పుడు పిల్లల నెలా కంట్రోలు చెయ్య గలను చెప్పు?" అంది.

ఆ తీవ్రతకు విస్మాంతపోయింది అనూరాధ. "పనిలో ఉన్నట్టున్నావు. నే వస్తా" అంటూ వెళ్ళిపోయింది.

పక్కగదిలో నిశ్చింతగా కూర్చుని రేడియో వింటు న్నాడు కృష్ణమూర్తి. నానిగాడు బాత్‌రూమ్‌లోంచి వస్తూనే ఏడుస్తున్నాడు. జారి పడ్డట్టున్నాడు.

"అమ్మా, నా చొక్కా ఉతుకు. ఇప్పుడే" అంటూ మారాం మొదలుపెట్టాడు. "ఉతకవా" అంటూ నిల దీశాడు. ఒళ్ళు మండింది పార్వతికి. వెధవ జానెడు లేడు గాని!

"ఉతక్కేంరా, ఉతుకుతాను. నీ చొక్కా ఒక్కటేం ఖర్మ, చాకిరేవు పెట్టి ఉతుకుతాను! ఇస్త్రీ పెడతాను. చిరిగినవి కుట్టిపెడతాను. అంతే ఏం కర్మ! విందు భోజనాలు వండి వడ్డిస్తాను. గూళ్ళూ గ్రటా


కృషెన్ సాల్టులు

తీసుకోండి

వీటితో

**మీ ఆకలి**

అధికమగును




క్రుషెన్ సాల్టుల 7 విధముల పని మిమ్ము స్వస్థతగా నుంచును!

నికోలస్ వారి (N) తయారు

శ్రేష్ఠతకు మరియు శుద్ధతకు మీకు గ్యారంటీ కలదు

KS.G.4.TEL

స్తున్నాను. బాత్‌రూములో జారిపడకుండా సోపాపేసి కడుగుతాను. సరేనా?'' ఒక్క ఓగిని హెచ్చుస్థాయిలో నిరసన పెట్టింది పార్వతి. ఒక్క వచ్చినట్టు నిలబడి పోయారు నాగినారు! రేడియో దగ్గరనుంచి లేచి ఇంటలికి వచ్చాడు కృష్ణమూర్తి. తీక్ష్ణంగా పార్వతికేసి చూశాడు. ఆవేశాన్ని, పొంగివస్తున్న దుఃఖాన్ని అదు పులో పెట్టుకుని మాట్లాడాలని చూసింది పార్వతి. ''నే చెయ్యవలసిన పన్లే ఉన్నాయి, తుండూ. నేనేం చెయ్యలేకపోతున్నాను.'' దుఃఖంతో కంఠస్వరం వణికింది పార్వతికి.

''నాని, పోయి పువ్వూ, అన్నాయీ లెక్కలు చేసుకోండి'' అని వాళ్ళని పంపించేశాడు కృష్ణమూర్తి.

ఆప్యాయంగా పార్వతిని తన సందిట పొదివి పట్టుకున్నాడు. పొంగిపొరలి వచ్చింది పార్వతికి దుఃఖం. కృష్ణమూర్తి గుండెల్లో ముఖం దాచుకుని ఏడ్చింది. ఏడుస్తూనే, ''తుండూ, ఎందుకిలా అయిపోయాను నేను? ఈ పని ఎలా పెరిగిపోయింది? పాపం! నానిగాడేం చేశాడని?'' అంది.

''పూడు, పార్వతీ. కొంచెం ఓర్చుకుంటే సరి పోయేదిగా? వెళ్ళి చీర మార్చుకో. వాళ్ళు వచ్చే టైం అయింది'' అని కన్నీళ్ళతో తడిసిన పార్వతి కళ్ళు ముద్దు పెట్టుకున్నాడు కృష్ణమూర్తి.

రాత్రి ఇంకేం రభస లేకుండా విందు భోజనాలు అయిపోయాయి. 'రాత్రి అలాగే ఉండిపోతే! అలాగే కృష్ణమూర్తి కౌగిట నిద్రపోతూ ఉండిపోతే!' అని పించింది పార్వతికి.

''నువ్వు ఇంటి పనీ, ఉద్యోగం చెయ్యలేవు. ఆ పని మానేయి, పార్వతీ'' అంటాడేమో కృష్ణమూర్తి అని ఎంతగానో ఎదురుచూసిన పార్వతికి నిరుత్సాహమే కలిగింది.

కాని తెల్లవారక తప్పదు. ఉద్యోగానికి ఒప్పుకున్నాక వెళ్ళకుండా తప్పదు. తెల్లవారి యథాప్రకారం క్లినిక్‌కు బయలుదేరింది పార్వతి. క్లినిక్ మెట్లు ఎక్కుతున్న ప్పుడు గాని జ్ఞప్తికి రాలేదు, డాక్టరుగారు పెందరాడే రమ్మన్న సంగతి. హడావిడిగా లోపలికివెళ్ళి తన బల్ల దగ్గిర కూర్చుంది. అగ్గిరాముడులా ఉన్నాడు డాక్టరు. అసలే చిరాకుగా ఉన్న పార్వతి మనస్సుకు ఎవరో తీరి కూర్చుని కీ ఇచ్చినట్లయింది.

''నిన్న చెప్పాను కదమ్మా, ఈ రోజు కొంచెం త్వరగా రమ్మని? నీ మూలాన అంత పనీ తలక్రిందు లైంది....'' ఇంకా ఏమేమిటో అనబోతున్న డాక్టరు గారి నోటికి తాళం పడింది. పార్వతి కళ్ళు నీళ్ళతో నిండాయి. ''నేనేం చెయ్యను? నా స్థితి ఎవరికీ అర్థంకాదు ...'' అంది.

''మిసెస్ కృష్ణమూర్తీ, మీ ఒంట్లో బాగులేనట్టు న్నట్టూ. మీ రింటికి వెళ్ళండి ఈ పూటకి. నిన్న సాయంత్రం సరస్వతి వచ్చింది. నాకు సాయం చెయ్య మని అడుగుతాను. ఐ యామ్ సారీ, వెరీ సారీ'' అన్నారు డాక్టరుగారు.

''ఆహా...'' నవ్వింది పార్వతి.

''మీ ఆడవాళ్ళలో వచ్చిన చిక్కే ఇది. మగవాడు మాట్లాడుతూంటే వింటారేగాని వినిపించుకోరు! ఆయన భార్య అతగాణ్ణి ఎందుకలాంటి టై కట్టుకో నిచ్చిందనో, పాపం సరిగా నిద్ర లేనట్టుంది అనో అత గాడి సమస్యలను గురించి ఆలోచించి, వాటిని మీ సమస్యలకు జతగా చేసుకుంటారు! మీ తత్త్వం నాకు బాగా తెలుసు!'' నవ్వని నవ్వు వెలిగింది డాక్టరుగారి ముఖంమీద.

విప్పారిన కళ్ళతో నిశ్చలంగా డాక్టరుగారికేసి చూస్తున్న పార్వతి తన చూపు మరల్చుకుంది.

''అదే వచ్చిన చిక్కు, డాక్టరుగారూ. నా తత్త్వం నాకూ తెలుసు. దానితో పోట్లాడే శక్తి లేదు నాకు'' అంది నెమ్మదిగా.

''అయితే ఆ బలహీనత్వాన్ని ఒప్పేసుకుంటే సరిపోతుం దిగా, మిసెస్ కృష్ణమూర్తీ!'' అన్నారు డాక్టరుగారు.

ఆయన మాట పూర్తిగా అర్థం అయింది పార్వతికి.

ఇన్నాళ్ళ తరవాత నిశ్చింతగా అడుగుపెట్టింది ఇంట్లో. కూనిరాగాలు తీస్తూ వంట చేస్తున్న తల్లిని పిల్లలూ, తండ్రీ వింతగా చూస్తూ వంట ఇంటి గుమ్మంలో నిలబడిపోయారు.

పిల్లల బొమ్మల పుస్తకాలు అన్నీ వేటేస్తుంటే వాటిని సర్దేసింది పార్వతి. చేస్తున్న కొద్దీ ఉత్సాహంగా ఉంది పార్వతికి. ఎన్నాళ్ళ కింత ఆనందం! ఎన్ని సంవత్సరాలైందో? ఎన్ని నెలలయిందో? లెక్కవేసి చూసింది పార్వతి. ఏడు వారాలు అయింది! 'ఏడు వారాలకే ఎంత జంకుపోయావు, పార్వతీ!' అనుకుని తనలో తనే నవ్వుకుంది.

తల్లిని చూసి తప్పిగా దగ్గిరికి వచ్చాడు నానిగాడు. ''ఏడవనా?'' అన్నాడు. అమాంతం వాణ్ణి ఎత్తుకుని గుండెల కద్దుకుంది పార్వతి. ''లేస్తావ్చే ఉలుకులా'' అంటూ ముద్దు పెట్టుకుంది. ''మరి వెళ్ళిపోతావుగా?'' అన్నాడు వాడు బెంగగా ముఖంతో.

''ఎక్కడికి?'' అప్పుడే ఉద్యోగం సంగతి పూర్తిగా మరిచిపోయింది పార్వతి! ''ఎక్కడికీ వెళ్ళను, నాని'' అంది.

అప్పుడే దగ్గిరికి వచ్చాడు బాబిగాడు. గోళ్ళు బాగా పెరిగిపోయి మట్టిలో నల్లగా ఉన్నాయి. 'నా కళ్ళెం అయిపోయాయి? తల్లిగా కాకుండా వ్యక్తిగా కూడా బతికే హక్కు లేకపోలేదు. కాని నువ్వు వ్యక్తిగా రాణిస్తున్న ఆ టైములో తల్లిగా ఎవరుంటారు?' అని అంతరాత్మను ప్రశ్నించుకుంది పార్వతి.

''అమ్మా, ఆ కుక్కపిల్ల నాతోటే వస్తేసింటే ఎలాగ?'' బిడియా బిడియమా మంటూ అడిగాడు బాబిగాడు.

''పోనీలే. ఉండనీరా'' అంది పార్వతి. దీపం వెలిగి నట్టు వెలిగింది వాడి ముఖం. ''నిజంగానా?'' అన్న ప్రశ్న వాడి పెదవులమీదే ఉండిపోయింది!

''బాగా తిండిపెడదాం. అదే బలిసి మన ఇల్లు కాపలా కాస్తుంది'' అంటూ పిల్లల నిద్దర్నీ చెరో పక్కా పెట్టుకుని కుర్చీలో కూర్చుంది పార్వతి. పక్కనే వచ్చి కూర్చుంటూ కృష్ణమూర్తి చిలిపిగా చూస్తూ, ''ఏమిటి కథ?'' అన్నాడు.

''నా ఉద్యోగం పోయింది, తుండూ. ఆ సరస్వతి మళ్ళీ వచ్చేస్తుంది'' అంది ఎంతో ఉత్సాహంగా పార్వతి.

''అరే!'' అని ఆశ్చర్యపడ్డాడు కృష్ణమూర్తి. భార్యను ఓదార్చాలంటే విచారంగా కనబడలేదు పార్వతి! అయినా ఎందుకైనా మంచిదని, ''పోనీ లేవోయ్, ఇంకో దానికి ప్రయత్నిద్దాం'' అన్నాడు.

''లేదు, తుండూ. నా కింకో ఉద్యోగం వద్దు'' అంది పిల్లలను దగ్గిరికి తీసుకుంటూ.

''అది కాదు, పార్వతీ. ఆడవాళ్ళకి ఆత్మతృప్తి కోసం అవకాశాలున్నాయి ఈ రోజుల్లో. ఉత్త ఆడవానివిగానే ఇల్లాలిగా గంటలూ ఎందుకు ఉండిపోవాలి?'' ఇంకా ఏమిటో చెప్పబోయాడు కృష్ణమూర్తి.

''ష్ ష్! నన్ను రెచ్చగొట్టకు. అలాంటివి ఉపకీ, సరస్వతికీ వదిలేద్దాం. నన్నో మొద్దుని అనుకో! వంటింటి కుందేలుని అనుకో! వ్యక్తిత్వం లేనిదాన్ని అనుకో! నాకేం ఇబ్బందిలేదు. తెలుసా?'' అంది పార్వతి.

''ఒరేయ్, పోయి పడుకోండిరా. మీ అమ్మతో కొంచెం మాట్లాడాలి'' అంటూ పిల్లలిద్దర్నీ అర్జెంటుగా తీసుకువెళ్ళి పడుకోపెట్టేసి వచ్చాడు కృష్ణమూర్తి.

పార్వతిని ఆత్రంగా తన కౌగిట చేర్చుకొంటూ,



మునికన్య

కత్తిరింపు చిత్రం—కోట సీతామహాలక్ష్మి (కోనూరు)

''నా భార్య ఉద్యోగంలో ప్రవేశించిన దగ్గిరనుంచి అలాంటి స్త్రీకోసమే నేను వెతుకుతున్నాను, పార్వతీ'' అంటూ మాట్లాడబోతున్న పార్వతి పెదవులు ముద్దు పెట్టుకున్నాడు కృష్ణమూర్తి.

పక్కగదిలో బాబిగాడి ఈర కుక్కపిల్ల ఊరేగిరి పోయేలా అరుస్తోంది. అంతకంతెగట్టిగా, ''ఊరుకో, ఊరుకో: అమ్మ వింటే పంపేస్తుంది నిన్ను'' అంటు న్నాడు వాడు.

ఎప్పుడూ కలగని ఆనందం, సుఖం పొంగి పొరలాయి పార్వతిలో.

'అనూరాధ రాసి చెప్తాను. ఆత్మవికాసం గురించి ఒకటో అరో నేనే చెబుతాను పాఠాలు! హుఁ!' అను కుని కృష్ణమూర్తి కౌగిట పదుకుంది పార్వతి. ★